క్లుప్తంగా

సేవాలాల్ దీక్ష విరమణ

నార్నూర్: శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలోని జగదాంబ దేవి ఆలయంలో సేవాలాల్ దీక్ష విరమణ మహా పూజను బుధవారం సేవాలాల్ భక్తులు నిర్వహించారు. బంజారా జాతీయ దీక్ష భూమి కొత్తపల్లి వద్ద శ్రీసద్గురు ప్రేమ్ సింగ్ మహారాజ్ చేతుల మీదుగా దీక్ష స్వీకరించి, 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ చేశారు. అనంతరం భోగ్ బండారో మహాపూజ నిర్వహించి దీక్ష విరమణ చేశారు. కార్యక్రమంలో బానోత్ గజానంద్, సురేశ్, ఫకీరా నాయక్, అనిల్‌నాయక్, చౌహాన్ మహేందర్, శివాజీ పటేల్, జాదవ్ బాలాజీ, ఆడే వసంత్, భిక్కు చౌహాన్, రాథోడ్ దిలీప్, అశోక్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండలంలోని హర్కపూర్‌తండాలో సేవాలాల్ దీక్ష చేపట్టిన సేవాలాల్ భక్తులు బుధవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని దీక్ష విరమించారు. 21 రోజులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి, ఉపవాస దీక్షలు విరమించారు. సేవాలాల్ ఆలయ మహారాజ్ బిక్కు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు జాదవ్ దుదిరామ్, ఉమజీనాయక్, జాదవ్ విఠల్, సంజీవ్, దేవనంద్, ఆనంద్ పాల్గొన్నారు.

29 నుంచి ఆలయ ప్రారంభోత్సవాలు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలో నిర్మించిన హనుమాన్ ఆలయ పారంభోత్సవ వేడుకలను ఈనెల 29 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఇంద్రవెల్లి పటేల్ మారుతి డొంగ్రె తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో మాట్లాడారు. ఈనెల 29, 30న ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక ప్రవచనలు, మే 1న విగ్రహ ప్రతిష్ఠాపన, కళసం ఆవిష్కరణ నిర్వహించడం జరుగుతందన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఫడ్ విశ్వనాథ్, బాబు ముండే, మారుతి దేవ్‌పూజే, కేశావ్ ముస్లే పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సిరికొండ: మండలంలోని వాయిపేట్ గ్రామంలోని మహంకాళీ దేవాలయ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం ఉట్నూర్‌లోని తన నివాసంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 22 నుంచి 25 వరకు ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

'కేంద్రంలో బీజేపీదే మళ్లీ అధికారం'

నేరడిగొండ: కేంద్రంలో బీజేపీతో మళ్లీ అధికారమని జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్, బీజేపీ నాయకులు తీగల నవీన్, జాదవ్ పరశురాం, భూమేష్, భీంరావు, గంగాధర్ పాల్గొన్నారు.

'గుడి స్థలానికి రక్షణ కల్పించాలి'

ఎదులాపురం: ఆదివాసీలు ఆరాధించే భీమన్న దేవుడి గుడికి సంబంధించిన స్థలానికి రక్షణ కల్పించాలని ప్రగతి శీల యువజన, ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గుడి స్థలాన్ని పరిశీలించారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్ మాట్లాడుతూ.. మావల మండలంలోని దుర్గానగర్ శివారులో ఉన్న తమ ఆరాధ్య దైవం భీమన్న దేవుడి స్థలంలో రీసాస్ ఆకాడమి స్కూల్, వివేకానంద ఎడ్యుకేషన్ కళాశాలకు చెందిన వారు చెత్తను పడేస్తున్నారని ఆరోపించారు. మరికొంత మంది స్థలాన్ని కబ్జా చేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారులు జోక్యం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం వినోద్‌కుమార్, అశోక్, సురేశ్, గజానంద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల దాహార్తి తీర్చాలి

నేరడిగొండ: వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సామాజిక కార్యకర్తలు కోరారు. నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన ముక్క శ్రీకర్ అటవీ ప్రాంతంలో వానరాలు దాహార్తి తీర్చుకునేలా తాగునీటిని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. వన్యప్రాణులు, కోతులకు తాగునీరు దొరకని పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సాబ్లే సంతోష్ సింగ్, రాములు, సుమన్, ప్రసాద్, సుధాకర్, వసంత్, దీపక్, రాజు, జాహిద్ పాల్గొన్నారు.

అందుబాటులోకి 'భారత్' రైస్

కైలాస్‌నగర్: భారత్ రైస్ ఆదిలాబాద్ మార్కెట్‌లో ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చేసింది. ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్‌చౌక్ సమీపంలో ప్రైవేట్ వ్యాపారుల ద్వారా ఈరైస్ విక్రయాలు మొదలయ్యాయి. కిలోకు రూ.29 చొప్పున అమ్ముతున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా ఒక కుటుంబానికి పది కిలోల బియ్యంను విక్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో కంటే తక్కువ ధర ఉండడంతో వాటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.


తలమడుగు: దేవాపూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు


కైలాస్‌నగర్: కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


ఆదిలాబాద్‌రూరల్: కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

కల్యాణం.. కమనీయం

జిల్లా వ్యాప్తంగా రాములోరి కల్యాణాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో మధ్య కల్యాణ వేడుకలు కన్నులపండువగా సాగింది. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి సీతరాముల కల్యాణాన్ని తిలకించారు. రామాలయాలు జైశ్రీరాం నినాదాలతో మార్మోగింది. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే జోగురామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ ఆయా వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్


ఉట్నూర్‌రూరల్: కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్


బజార్‌హత్నూర్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్


కైలాస్‌నగర్: మహిళల బైక్ ర్యాలీ


తలమడుగు: కుచులపూర్‌లో శోభాయాత్ర


తాంసి: సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


కైలాస్‌నగర్: హోమం నిర్వహిస్తున్న భక్తులు


ఆదిలాబాద్‌రూరల్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్


నేరడిగొండ: పూజలు చేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్


జైనథ్: పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న


బేల: రాములోరి కల్యాణం తిలకిస్తున్న భక్తులు


ఇచ్చోడ: పట్వారిగూడలో..


ఇంద్రవెల్లి: పూజలు చేస్తున్న భక్తులు


నేరడిగొండ: శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

అనుసంధాన రోడ్లకు మోక్షమెప్పుడో?


ఈ ఫొటోలో కనిపిస్తున్నది ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ నుంచి ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని లాండ సాంగ్వి గ్రామానికి వెళ్లే అంతర్గత రోడ్డు. ఈరోడ్డు గుండా అనుకుంట, యాపల్‌గూడ, రామాయి గ్రామాలకు చెందిన ప్రజలు లాండసాంగ్వి గ్రామంతో పాటు అర్లి(బి), జైనథ్ మండలంలోని ఆడ, కంఠ, నిరాల, జైనథ్ గ్రామానికి వెళ్తుంటారు. రోడ్డు గుంతలమయంగా మారడంతో ఆదిలాబాద్ పట్టణానికి వెళ్లి తిర్పెల్లి మీదుగా వెళ్లాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. దీంతో సుమారు 5 కిలోమీటర్లు దూరభారం పెరుగుతుంది.


ఈబీటీ రోడ్డు సుమారు గత పదేళ్ల కిందట వేశారు. అనంతరం ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో కంకర తేలి రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. తరోడ, జైనథ్ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు భోరజ్ మీదుగా ఆయా గ్రామాలకు వెళ్తున్నారు. సుమారు 3 కిలో మీటర్ల దూరభారం పెరుగుతుంది.

- పెరుగుతున్న దూరభారం
- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలో పలు గ్రామాల పరిధిలో ఉన్న అనుసంధాన రహదారులు అధ్వానంగా మారాయి. రహదారుల పునరుద్ధరణ సరిగా లేక స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా వీటి నిర్వహణ లేక వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ఒక గ్రామానికి మరొక గ్రామానికి అనుసంధానంగా ఉన్న రహదారులను పాలకులు, అధికారులు పట్టించుకోక అవస్థలు పడుతున్నారు.

రోడ్లపై గుంతలు

మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే అంతర్గత రోడ్లుకు ఏళ్ల తరబడి మరమ్మతులు లేకపోవడంతో పెద్దపెద్ద గుంతలు పడ్డాయి. బీటీ రోడ్లపై కంకర తేలి అధ్వానంగా మారాయి. దీంతో ప్రయాణికులు కిలో మీటర్ల మేర తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీంతో వారికి దూరభారం పెరగడంతో పాటు ఖర్చు సైతం పెరుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మొరాయిస్తున్న వాహనాలు

గుంతలు పడి కంకర తేలినా.. ప్రజలు ఆరోడ్డు గుండానే ప్రయాణం చేస్తున్నారు. దీంతో వాహనాలు మొరాయిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. వర్షాకాలంలో ఈరోడ్డు గుండా కనీసం నడవలేని పరిస్థితి. అంతేకాకుండా ప్రమాదాలు సంభవించి గాయపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

'కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు'


మాట్లాడుతున్న ఆరెల్లి మల్లేశ్

సిరికొండ: కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు మాటలను ప్రజలు విశ్వసించరన్నారు. రాజకీయంగా రెండు ఎంపీ టికెట్లతో పాటు కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ మాదిగలకు కేటాయించిన బీజేపీకే మాదిగలు అండగా ఉంటారన్నారు. ఒక్క సీటు కేటాయించకుండా 80 లక్షల మంది మాదిగలను అవమానించిన కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగేందుకు మాదిగ వాడలకు వస్తే తరిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గైక్వాడ్ సురేశ్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రీకాంత్, ఆయూష్, కోలపాక రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రజల్లో సీఆర్‌ఆర్‌ది చెరగని ముద్ర

కైలాస్‌నగర్: ప్రజల్లో చిల్కూరి రామచంద్రారెడ్డిది చెరగని ముద్ర అని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మాజీ మంత్రి సీఆర్‌ఆర్ 81వ జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజాసేవభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

సీఆర్‌ఆర్ నివాసంలో...

మాజీ మంత్రి సీఆర్‌ఆర్ జయంతి వేడుకలను శాంతినగర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మాజీ నాయకులు అల్లూరి సంజీవరెడ్డి, సాజిద్‌ఖాన్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు దామోదర్ రెడ్డి, దిగంబర్‌రావు పాటిల్,


నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి


వసీముద్దీన్ పాల్గొన్నారు.

తలమడుగు: స్వర్గీయ రాష్ట్ర మాజీ మంత్రి సీఆర్‌ఆర్ సేవలు మరువలేనివని కజ్జర్ల మాజీ సర్పంచ్ వెల్మ నారాయణ్ రెడ్డి అన్నారు. బుధవారం చిలుకూరి రామచంద్ర రెడ్డి జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామాల అభివృద్ధికి పేద్దపీట వేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పూర్ణచందర్ పాల్గొన్నారు.

సన్మానం

నేరడిగొండ: ఉగాది, శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఇటీవల రవీంద్ర భారతిలో పద్యసారస్వత పీఠం ఆధ్వర్యంలో జరిగిన శతాధిక కవి సమ్మేళనంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు వనజా సంతోష్ పాల్గొని పద్య పఠనం గావించి పద్య వైభావాన్ని చాటారు. ఈ సందర్భంగా పద్య సారస్వత పీఠం అధ్యక్షుడు అవధాని అవుసుల భానుప్రకాశ్, ప్రధాన కార్యదర్శి మరుమాముల దత్తాత్రేయ శర్మ, జాతీయ సాహిత్య పరిషత్ ప్రాంత అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటరెడ్డి రవీంద్ర భారతిలో ఆమెను ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

తలమడుగు: కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులైన బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, తలమడుగు జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీపీ కల్యాణలక్ష్మి రాజేశ్వర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి సమక్షంలో మండలంలోని పల్లి (బి) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్కు పటేల్, సొసైటీ డైరెక్టర్ లింగారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాబన్న, కొండ గంగాధర్, నర్సింహులు, విఠల్, గంగన్న, నరేశ్, నగేశ్ పాల్గొన్నారు.